# అత్తా కోడలీయం

**- వలివేటి నాగచంద్రావతి**

"రేవతీ ఓసారి ఇటు వచ్చివెళ్ళు తల్లీ".

'తెల్లారి లేచిందగ్గర్నించీ ఇది వందోసారి పిలుపు' లోలోపలే విసుక్కున్నాను, డైనింగ్ టేబుల్ దగ్గర హడావుడిగా కారియర్లు సర్దుతూ.

ఉదయం ఎనిమిది గంటలవుతోంది. ఇంకో పావుగంటలో పిల్లల్ని స్కూళ్ళకీ ఆయన్ని డ్యూటీకీ పంపాలి. పంపటమంటే మాటలతో అయ్యే పనా?

వంట, టిఫిన్లు, పిల్లల యూనిఫాం ఇస్త్రీలు, షూపాలిష్‌లు, టైలకోసమో బ్యాడ్జీలకోసమో వెతుకులాటలు, మధ్యమధ్య పిల్లరాక్షసుల పేచీలు... ఆయనగార్కి బ్రష్‌మీద పేస్ట్ మొదలు రేజర్‌సెట్ దాకా అమర్చిపెట్టడాలు, కొండొకచో చేతికందించడాలు... అయిదింటికే లేచినా ఈ పనులన్నీ పూర్తవ్వాలంటే అష్టావధానం చెయ్యాల్సిందే.

'ఈ గడబిడ చాలనట్టు ఈవిడగారి నస ఒకటి నా ప్రాణానికి' నాకు తెలీకుండానే నుదురు చిట్లించాను మరోసారి.

"అమ్మ పిలుస్తున్నట్టుంది రీతూ".

'ఆహా, ఇంకా హెచ్చరిక రాలేదేమా అనుకుంటున్నాను. ఇటు అమ్మనోట ధ్వని వెలువడటమేమిటి, అటు కొడుకు ప్రతిధ్వనించకపోవడమేమిటి?'

"వెళ్తున్నానండీ" అన్నాను పైకి.

తీరాజేసి చేతిలోపని వదిలేసి ఆదరాబాదరా దగ్గరకెడితే ఏం ఉండదు. తలగడ సరిచెయ్యమనో కాసిని మంచినీళ్ళివ్వమనో ఇందాక పాలల్లో అటుకులు నానేసి సుబ్బుడికి (సుబ్బుడంటే మా ఆయన. పేరు సుబ్రమణ్యంలెండి) పెట్టమన్నాను, నానేశావా? అనో అంటుంది. అదీ సంగతి.

తట్టుగాలి రేగదూ ఎవర్కైనా. అయినా పైకి విసుక్కోటానికి లేదయ్యె. ఏం చేస్తాం, ఖర్మ.

అరగంట తర్వాత ఇల్లు సద్దుమణిగింది. శబ్దాలయితే అణిగాయేమోగానీ ఇల్లు కిష్కింధలా ఉంది.

ఇదివరకైతే గంటలో చకచకా ఇల్లంతా చక్కబెట్టేసేదాన్ని. వాషింగ్ మెషీన్‌లో బట్టలుపడేసి తొమ్మిదింటికల్లా టిఫిన్‌ప్లేటు పట్టుకుని టీవీ ముందరో, పేపరు ముందేసుకునో ఓ గంట హాయిగా సేదదీరేదాన్ని. ఆపైన మళ్ళీ పనిలో దిగేదాన్ని.



అత్తయ్య వచ్చినప్పటినించీ ఆ గంట తీరుబాటు కూడా ఉండటంలేదు, ప్చ్!

"అమ్మాయ్ రేవతీ, పిల్లలు వెళ్ళారా? నువ్వేమాటు..."

అదిగో మళ్ళీ పిలుపు. నిట్టూరుస్తూనే కదిలాను.

అత్తయ్యకి స్నానం చేయటంలోనూ చీర కట్టుకోవటంలోనూ సాయంచేసి మంచంమీద పడుకోబెట్టాను.

"ఈ చెయ్యీ కాలూ విరుచుకుని నిన్ను చాలా అవస్థపెడుతున్నానే అమ్మా! ఎప్పటికి మళ్ళీ మామూలవుతానో... ఎప్పటికి నీ భారం తీరుస్తానో ఏంటో..."

ఒక్కొక్క పనీ చేయించుకుంటూ ఆవిడలా అంటూ ఉంటుంది.

'ఫరవాలేదులెండి' అంటాన్నేనూ పొడిపొడిగా.

మనస్ఫూర్తిగా నేనామాట అనలేని మాట నిజం. ఏం చేయను? పాడీపంటా చూసుకుంటూ పల్లెటూర్లో ఆవిడా, ఉద్యోగమూ పిల్లల్నీ చూసుకుంటూ ఇక్కడ మేమూ సుఖంగా ఉండేవాళ్ళం.

ఎప్పుడన్నా పదిరోజులు చూడొచ్చేది. దంపుడు బియ్యమూ కమ్మని నెయ్యీ పట్టుకొచ్చేది. గౌరవంగా చూసేవాళ్ళం. మేము వెళ్ళినా అంతే. సెలవులన్నీ సరదాగా గడిపి, ఆవిడిచ్చిన తాజాకూరలూ పళ్ళూ ఫలహారాలూ పట్టుకుని తిరిగొచ్చేవాళ్ళం.

సవ్యంగా గడిచిపోయిన రోజులవి.

గొడ్లపాకమీద పాకిన ఆనపకాయని నిచ్చెనేసుకుని కోయబోయి జారిపడి చెయ్యీ కాలూ విరగ్గొట్టుకుంది అత్తయ్య. కాలు మడమ దగ్గర చిట్లింది. కుడిచెయ్యి విరిగింది. ఊళ్ళోవాళ్ళు కబురుచేస్తే పరిగెత్తుకెళ్ళాం. తీసుకొచ్చి కట్లు కట్టించాం. ఆరువారాలపాటు మంచం దిగకూడదన్నారు డాక్టర్లు. అప్పట్నించీ పెరిగింది నాకీ పనిభారం.

అత్తయ్యొచ్చి నెల్లాళ్ళయింది. నాకు అలసటతో పాటు అసహనమూ పెరుగుతోంది. ఏం చేసేది, ఎంతకని సర్దుకుపోయేది! ఎప్పటికప్పుడు ఆవిడ నా ఓటమికి పరీక్షపెడుతోంది. రాత్రి నిద్రంటూ ఎప్పుడు కళ్ళు మూసుకుంటుందో తెలీదు, చీకటితో నేను లేచేటప్పటికే మేలుకుని ఉంటుంది.

అప్పట్నించీ మొదలు సుప్రభాతాలు.

"చక్కగా పొద్దుటే లేస్తావు. అలా పళ్ళన్నా తోముకోకుండానే పొయ్యి రాజెయ్యకపోతే రెండు చెంబులు ఒంటిమీద దొర్లించుకుని పనిలోకి దిగరాదూ, ఇంటికీ ఒంటికీ మంచిది".

"పిల్లలకలా వేపుళ్ళూ ఊరగాయలూ పెట్టమాకే రేవతీ! కమ్మగా పప్పూ ఆకుకూరా వండు. రుచికి రుచీ బలానికి బలమూను" అంటూ అక్కర్లేని సలహాలు.

కథ

"ఆ బ్రెడ్డూ జామూ మింగుడు పట్టంలేదే అమ్మా. రెండు ఇడ్డెన్లో ఓ అట్టుముక్కో చేసిపెట్టు తల్లీ".

"ఈ మందులు మింగీమింగీ నాలిక చవి చచ్చిపోయిందే. కాస్త చింతకాయతొక్కో కొంచెం అల్లం పచ్చడో నూరిపెడుదూ" ఇట్లా గొంతెమ్మ కోరికలు.

'మా ఊళ్ళో వెంకటస్వామనీ...' అనో, 'నేను వయసులో ఉండగా ఓమాటు...' అంటూనో, 'మీ మామగారంటే ఊళ్ళో...' అంటూనో ఊకదంపుడు కబుర్లు.

అబ్బబ్బబ్బబ్బ... ఇంటిమీదికొచ్చి ఎక్స్‌ట్రా చాకిరి నెత్తినేసింది చాలక, చెవిలో జోరీగలా ఈ హోరు ఒకటి. స్వేచ్ఛగా ఏ ఇరుగుపొరుగు వాళ్ళతోనో కలిసి షాపింగుకు వెళ్ళటానికి లేదు. విశ్రాంతిగా పేపరో పుస్తకమో పట్టుకుని మంచంమీద వాలటానికి లేదు. ప్చ్, బందిఖానా అయిపోయింది ఇల్లు.

ఈవిడగారు ఎప్పుడు పూర్తిగా కోలుకుంటుందో, ఆవిడింటికి ఆవిడ ఎప్పుడు వెళ్ళిపోతుందో.

ఇట్లా ఎప్పుడెప్పుడా అని నేను ఎదురుచూస్తోంటే, ఆయనగారంటారు- 'అమ్మ పెద్దదయిపోయింది రీతూ. ఇంకా పొలమూ ఇల్లూ అంటూ ఆ ఊళ్ళో ఒంటరిగా ఉండటం మంచిదికాదు. ఇదిగో ఇట్లాగే మళ్ళీ ఎప్పుడో ప్రాణం మీదకి తెచ్చుకుంటుంది. ఎలాగైనా నచ్చజెప్పి ఇక్కడే ఉంచెయ్యాలి' అని.

ఆరి భగవంతుడా! పర్మినెంటుగా, ఈ కుంపట్ని నా నెత్తికెక్కించుకోవటమా. నావల్ల కాదు. చెడ్డదాన్ననుకుంటే అనుకోనీ. ఎక్కడుండేవాళ్ళు అక్కడుండటమే మంచిదని ఆయనకి మెల్లగా నచ్చచెప్పాలి.

వీధి తలుపు చప్పుడవుతోంది. ఆలోచనలు ఆపాను.

వచ్చింది మా అన్నయ్య చంద్రమౌళి. సివిల్ ఇంజినీరింగ్ చేశాడు. ఉద్యోగం కోసం ఎదురుచూసీ చూసీ విసుగొచ్చి ప్రైవేటుగా కన్‌స్ట్రక్షన్స్ మొదలు పెట్టాడు. కార్పొరేషన్ పనులు కూడా చేతికొచ్చాయి. బాగానే సంపాదిస్తున్నాడు.

మా ఇద్దరికీ వయసులో తేడా చాలా తక్కువ. దగ్గరతనం బాగా ఎక్కువ. ఒకే ఊళ్ళో ఉండటంచేత తరచుగానే నన్ను చూడొస్తుంటాడు. మంచిగానీ చెడ్డగానీ ప్రతీదీ నాతో పంచుకుంటుంటాడు.

"ఏమిట్రా... సుజాత ఇవాళ టిఫిన్ పెట్టనందా ఏంటి? పొద్దున్నే దిగబడ్డావు" మేలమాడబోయేదాన్నల్లా దైన్యం మూటగట్టినట్టు వేళ్లాడిపోతున్న వాడి మొహంచూసి ఆగాను.

"ఏమయింది మౌళీ?" అడిగాను.

"సుజా మరీ రాక్షసయిపోతోందే. అమ్మ పొడంటేనే బొత్తిగా గిట్టడంలేదు".

సుజాత మొదట నా ఫ్రెండ్. తరవాత మా అన్నయ్యకి భార్య అయింది. అంటే ఇప్పుడు మౌళి చెప్పబోయేది అత్తాకోడళ్ళ తగూ అన్నమాట.

మొన్నటిదాకానేమో అమ్మ తన అత్తరికం పవరు చూపించింది. ఇప్పుడు కోడలి వంతొచ్చింది. బదులు

తీర్చుకొంటోంది.

"ఎప్పుడూ ఉండే భాగోతమేగా" అన్నాను నిర్లిప్తంగా.

"కొత్త ఉత్పాతమే లేవనెత్తింది మీ ఫ్రెండు. అమ్మని వృద్ధాశ్రమంలో చేర్పించెయ్యాలిట. లేకపోతే తనింట్లోంచి వెళ్ళిపోతుందిట".

అవాక్కయ్యాను. ఏవో చిట్టీపొట్టీ విసుగులూ కోపాలూ అనుకున్నానేగానీ ఇంత విషమ పరిణామాన్ని ఊహించలేదు.

"అమ్మ గొంతు కరుకూ మాట పదునూ అని నాకు తెలుసు..." మౌళి అంటున్నాడు.

నాకూ తెలుసు. 'ఎందుకమ్మా అట్లా ప్రతిదానికీ నోరుచేసుకుంటావు' అంటే వెంటనే తగ్గేది. తగ్గి నవ్వేది. 'నీకేం తెలుసే భడవా. నీకు మూడేళ్ళు. నీ తమ్ముడికి రెండేళ్ళు. మీ నాన్న నా రాతకి నన్నొదిలి, తను ఈ లోకాన్నొదిలాడు. అప్పట్నుంచి ఇప్పటిదాకా ఒంటిచేత్తో ఈ సంసారాన్ని నిభాయించుకొచ్చాను. నిప్పులాగా బతికాను. ఈ గట్టి నోరుండబట్టేనే' అనేది. చివరికి, 'అవసరం లేకపోయినా ఇప్పుడూ అదే అలవాటయి పోయిందే' అనేది ముక్తాయింపుగా. పెద్దది. ఇంకేం అనగలం.

"మొన్నమొన్నటిదాకా ఆ గడుసుతనంతోటే తనన్నమాటే వేదంగా ఇంట్లో ప్రతి ఒక్కళ్ళూ పాటించేలా సాగించుకున్న మాటా నిజమే" చెప్పుకు వస్తున్నాడు మౌళి.

ఆ మాటా నిజమే. ఏడాదికిందట పెరాలిసిస్ వచ్చి కాలూ చెయ్యీ నోరూ పడిపోయేదాకా ఇంట్లో అమ్మదే రాజ్యం.

కాపురానికొచ్చి పదిహేనేళ్ళయినా సుజాత తనంత తాను ఓ చీరన్నా కొనుక్కుని ఎరగదు. పుట్టింటికి వెళ్ళినా సరే, అమ్మ చెప్పిన రోజుకీ రమ్మన్న టైముకీ రావాల్సిందే. అమ్మ గయ్యిమంటున్నా తలెత్తేది కాదు, నోరు విప్పేది కాదు.

మౌళి అయినా అంతే. ఎంత సంపాదించినా తెచ్చిందంతా పైసలతో సహా అమ్మ దోసిట్లో పోసేవాడు. ఓ వంద అడిగి జేబులో పెట్టుకొనేవాడు.

"కుటుంబమనేది ఒక్కరి మాటమీద నడిస్తే అది సవ్యంగా సాగుతుందని నా నమ్మకం. ఇంటికి పెద్ద తలకాయ. కాస్త నోటిదురుసే కానీ అమ్మకంటే మా బాగు కోరేవారెవరుంటారు చెప్పు. బాధ్యతల భారాన్ని అమ్మ భుజాన ఉంచితే మేము నిశ్చింతగా ఉండొచ్చని నేననుకున్నాను".

వాడి అభిప్రాయం కరక్టే కదా!

"అమ్మ పెట్టే ఆంక్షలే కాదు, ఆవిడ చూపించే ఆపేక్షలు కూడా చవిచూసిన మనిషే కదా సుజాత. తనూ నాలాగే ఆలోచిస్తుందనుకున్నాను. పెద్దావిడ ఒక మాటన్నంత మాత్రాన ముంచుకుపోయేదేముందిలే అని సర్దుకుపోతోందనుకున్నాను".

కాదా?

"ఇప్పుడు తెలుస్తోంది రీతూ, ఆవిడగారు తన అత్తగారి ఆరళ్ళ లిస్టంతా పొల్లుపోకుండా కడుపులో దాచుకుందని. తన వాలకం చూస్తోంటే కక్ష తీర్చుకోవటం కోసమే ఇన్నేళ్ళూ కాచుకున్నట్టనిపిస్తోంది".

నేనూ కనిపెట్టానా సంగతి. అమ్మ మూలనపడ్డాక సుజాత తీరుమారింది. సింహం ముందు గంగిగోవులా ఉండేదప్పుడు. ఇప్పుడూ గోవే కానీ కొమ్ములు విసిరే గోవు. మొహంలో నిరసనా మాటలో నిర్లక్ష్యమూ కొట్టొచ్చినట్లు కనబడుతున్నాయి. తను మారిందని స్పష్టంగా తెలుస్తోన్నా మొత్తం చాకిరీ మీదపడిందయ్యో. ఆమాత్రం విసుగు ఎవరికైనా వస్తుందిలెమ్మనుకున్నాను.

"పెద్దపులిలాగా తిరిగేది అమ్మ. ఇప్పుడావిడ పరిస్థితేమిటి? కాలు ఈడుస్తూ నడవలేక నడవలేక నాలుగడుగులేస్తోందిప్పుడిప్పుడే. ముద్ద ముద్దగా అర్థమయీ అవనట్టుగా మాట్లాడుతోంది. వేళ్ళ పట్టులేక అన్నంకూడా కలుపుకోలేక పోతోంది. జాలిపడాల్సిన స్థితి. అట్లాంటావిడ దగ్గర 'ఆరోజున అలా చేశావు, ఫలానారోజున ఇలా అన్నావు' అని సతాయిస్తుంది. 'చేసిన పాపం ఎక్కడికి పోతుందీ' అని ఎత్తిపొడుస్తుంది".

"అదేవిటో రీతూ, సుజాకి అమ్మ నోటి వాటమూ నిరంకుశ ధోరణే తప్ప ఆవిడ మన కోసం పడ్డపాట్లు గుర్తుకురావటంలేదెందుకని? "

ఆశ్చర్యమే మరి. పరాయివాళ్ళెవరో అమ్మని గడుసుదనో ఇంకొంచెం అతిశయించి గయ్యాళిదనో బిరుదులిచ్చి ఉండొచ్చునుగాక. పైన గట్టి పెచ్చు ఉన్నా లోపల మధురమైన గుజ్జున్న పండులాంటిది మా అమ్మ మనస్తత్వం.

ఆవిడ పిల్లలం మా అమ్మ మంచిదని మేం చెప్పుకోవటంలో గొప్పేంలేదు.

కానీ, 'అత్తయ్య ఆదరించకపోతే ఈ ఇంటికి రాగలిగేదాన్నా? అసలు భూమ్మీద ఇంకా ఉన్నానంటే మీ అమ్మ మూలానే కదా' అని మొన్న మొన్నటిదాకా సుజాతే అనేది.

ఆ రోజున జరిగింది నాకిప్పటకీ కళ్ళక్కట్టినట్టే ఉంది...

నా స్నేహితురాలిగా మా ఇంటికి వచ్చి పోతూండే సుజాత ఓరోజు అర్ధరాత్రి మా ఇంటి తలుపు తట్టింది. మేమందరం లేచాం. అమ్మే తలుపు తీసింది.

'మౌళిని ప్రేమించాను. మావాళ్ళు వేరే సంబంధం చూశారు. దిక్కుతోచట్లేదు నాకు. ఇటు పరిగెత్తుకొచ్చాను. ఏం చేసినా మీదే భారం' అంటూ కళ్ళనీళ్లతో అమ్మ కాళ్ళు చుట్టేసుకుంది.

అమ్మ చచ్చినా ఒప్పుకోదనుకున్నాను. అమ్మ



సరేననకపోతే మౌళి కూడా అమ్మని ఎదిరించగలిగేవాడు కాదు. నాకు తెలుసా సంగతి. కానీ అమ్మ పెద్దమనసుతో ఆలోచించింది. కులం, గోత్రం అనకుండా కట్నం ఊసెత్తకుండా వాళ్ళిద్దర్నీ ఒకటి చేసింది. అంత మంచితనాన్ని ఎలా మరిచిపోయింది సుజాత?

"ఒంట్లో బాగాలేని మనిషిమీద ఎందుకు అలా మండిపడతావు అంటే, 'సరిగ్గా ఉన్నప్పుడు ఎప్పుడైనా నన్ను నోరెత్తనిచ్చిందా? నాకెలా వస్తుందిప్పుడు సానుభూతి' అంటుంది. అమ్మని ఓల్డేజ్ హోమ్‌లో చేర్పించెయ్యాలట. 'ఆవిణ్ణి చూస్తేనే పగవాళ్ళని చూస్తున్నట్టుంది నాకు. హోమ్‌లో చేర్పించండి. నెలకింతని కట్టేస్తే వాళ్ళే చూసుకుంటారు. కాదంటే నా పుట్టింటికి వెళ్ళిపోతాను' అని బెదిరిస్తోంది. భార్యని పుట్టింటికి పొమ్మని, పరువుని రోడ్డుకెక్కించనా? ఆలి మాట విని అమ్మని ఆశ్రమానికి పంపనా..? ఏం చెయ్యను? సుజాకి అమ్మ వేసిన చివాట్లు మాత్రమే గుర్తున్నాయి. నాకు అమ్మ చూపించిన మమతా వాత్సల్యాలు కూడా జ్ఞాపకమున్నాయి. ఇప్పటికీ నేనింటికి రావటం ఆలస్యమైతే అర్ధరాత్రి పన్నెండవనీ ఒంటిగంటవనీ మెట్లమీద ఆ చచ్చుబడిన కాలుని బారజాపి ఇబ్బంధిపడుతూనే నాకోసం ఎదురుచూస్తూ కూర్చుంటుంది. నాలుగేళ్ళక్రితమే కదూ, నాకు అల్సరు ఆపరేషన్ అయిందీ... అప్పుడు మొక్కుకున్నానంటూ అంత పెద్ద

(తరువాయి 14లో...)

మా కష్టమర్లకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు మరియు సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజయ్ హోమ్స్
షామీర్‌పేట్
కరీంనగర్ హైవేపై




ధరలు పెరగకముందే
సంక్రాంతి లోపు బుక్ చేసుకోండి.

మోడల్ హౌసెస్ సిద్ధం

విశిష్టతలు :
- గృహాలు 200 చ.గ.ల భూవిస్తీర్ణం నుండి
- కాలుష్యరహిత ప్రదేశం
- ప్రాథమిక వసతులైన నీరు, డ్రైనేజి, కరెంటు లభ్యం
- మొక్కల పెంపకం ◆ విశాలమైన తారురోడ్లు
- వీధి దీపాలు ◆ వాస్తు ప్రకారం నిర్మాణం
- రేట్లు ఎప్పటికప్పుడు మారతాయి
- రిజిస్ట్రేషన్, వాట్, విద్యుత్తు, ఎస్.టి.పి.లు అదనం

* All measurements to be converted in to Metric System

ప్రత్యేక ఆఫర్*
ఇండిపెండెంట్ హౌస్ బుకింగ్‌పై సెలబ్రిటీ క్లబ్, షామీర్‌పేటలో రూ. 75,000/- ల విలువ గల మెంబర్‌షిప్‌కి అర్హులు

త్వరపడండి. కొద్ది గృహాలు మాత్రమే కలవు.

* నిబంధనలు వర్తిస్తాయి

PRAJAY
Prajay Engineers Syndicate Ltd.
4-1-2/4, Eden Garden Road, Ramkote,
Hyderabad. Ph: 24751717, 24753101
Mobile: 99497 36015.

# చరిత్రలో ఈవారం

**డిసెంబరు 31**

**1600:** భారత్‌లో ఈస్టిండియా కంపెనీ స్థాపన.

**1695:** ఇంగ్లండులో దుకాణాలపై కిటికీ పన్ను విధించారు. దీంతో వ్యాపారులంతా కిటికీలు తొలగించి విక్రయాలు మొదలుపెట్టారు.

**1929:** జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతన లాహోర్‌లో జరిగిన జాతీయ కాంగ్రెస్ మహాసభల్లో 'సంపూర్ణ స్వాతంత్ర్యం' కావాలన్న తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఏటా జనవరి 26ను స్వాతంత్ర్య దినోత్సవంగా జరపాలనీ నిశ్చయించారు. ఈ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలే సహాయనిరాకరణ ఉద్యమానికీ ఉప్పుసత్యాగ్రహానికీ దారితీశాయి.

**1991:** 1922లో నాలుగు రిపబ్లిక్కులతో ఏర్పడిన సోవియట్ యూనియన్ విడిపోయింది.

**1999:** ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్ చేసిన పాక్ తీవ్రవాదుల డిమాండ్ ప్రకారం వారి ఇద్దరు సహచరులను జైలు నుంచి వదిలేయడంతో విమానాన్ని విడిచిపెట్టారు.

**జనవరి 1**

**క్రీ.పూ.45:** జూలియన్ క్యాలెండర్ అమల్లోకి వచ్చింది.

**404:** రోమ్‌లో ఆఖరి గ్లాడియేటర్ పోరాటం జరిగిన రోజు.

**630:** మహమ్మద్ ప్రవక్త తన అనుచరులతో మక్కాకు పయనమయ్యారు.

**1801:** ద లెజిస్లేటివ్ యూనియన్ ఆఫ్ కింగ్‌డమ్ ఆఫ్ గ్రేట్‌బ్రిటన్, కింగ్‌డమ్ ఆఫ్ ఐర్లండ్‌లు కూడా కలవడంతో యునైటెడ్ కింగ్‌డమ్ ఏర్పడింది.

**1808:** అమెరికాలోకి బానిసల దిగుమతిపై నిషేధం అమల్లోకి వచ్చింది.

**1862:** 1860 అక్టోబరులో ఆమోదించిన భారత శిక్షాస్మృతి, క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ అమల్లోకి వచ్చాయి.

**1877:** ఇంగ్లండు రాణి విక్టోరియాని భారత దేశానికి మహారాణిగా ఢిల్లీలో ప్రకటించారు.

**1880:** భారత్‌లో మనియార్డర్ పద్ధతి ప్రవేశపెట్టారు.

**1912:** 'రిపబ్లిక్ ఆఫ్ చైనా' ఏర్పాటైంది.

**1959:** క్యూబా విప్లవం ఫలించింది. అధికారంలో ఉన్న బటిస్టాను గద్దె దించి ఫిడెల్‌క్యాస్ట్రో క్యూబా పగ్గాలు చేపట్టాడు.

**1973:** జనరల్ ఇన్స్యూరెన్స్, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలను జాతీయం చేశారు.

**2000:** కంప్యూటర్ నిపుణులందరినీ ఎంతో ఆందోళనకు గురిచేసిన Y2K సమస్య అంతగా ఇబ్బంది పెట్టకుండానే పరిష్కృతమైంది.

**2001:** కలకత్తా పేరును అధికారికంగా 'కోల్‌కత'గా మార్చారు.

**2002:** యూరోడే. యూరోపియన్ యూనియన్‌లోని దేశాలన్నిటా ఒకే కరెన్సీ (యూరో) విధానం అమల్లోకి వచ్చింది.

**జనవరి 2**

**1757:** బెంగాల్‌పై దండెత్తిన రాబర్ట్‌క్లైవ్ నవాబు సిరాజుద్దౌలాను ఓడించి కోల్‌కతను ఆక్రమించుకున్నాడు.

**1910: మహాకవి శ్రీశ్రీ (శ్రీరంగం శ్రీనివాసరావు) విశాఖపట్నంలో జన్మించారు.**



**జనవరి 3**

**1496:** లియొనార్డో డావిన్సీ ఎగిరే యంత్రాన్ని ప్రయోగించి విఫలమయ్యాడు.

**1925:** బెనిటో ముస్సోలినీ తనను తాను ఇటలీ నియంతగా ప్రకటించుకున్నాడు.

**2004:** 3- నాసా ప్రయోగించిన 'స్పిరిట్ రోవర్' అంగారకుడిపై సురక్షితంగా దిగి ఆ గ్రహం తాలూకా త్రీడీ చిత్రాలను తీసి భూమికి పంపించింది.

**జనవరి 4**

**1493:** అమెరికాను కనుగొన్న క్రిస్టఫర్ కొలంబస్ అక్కణ్నుంచి తిరుగుపయనమయ్యాడు.

**1643: గురుత్వాకర్షణ శక్తి గురించి ప్రపంచానికి తెలియజెప్పిన ప్రముఖ శాస్త్రవేత్త ఐజాక్ న్యూటన్ జన్మదినం.**



**1809:** అంధులకు అక్షరాలను పరిచయం చేసి వారి లోకాన్నే మార్చేసిన లూయిస్ బ్రెయిలీ జన్మించారు. 1852 జనవరి 6న ఆయన మరణించారు.

**1847:** రివాల్వర్‌ను కనుగొన్న శామ్యూల్‌కోల్ట్ ఆ పిస్టల్‌ను అమెరికా ప్రభుత్వానికి విక్రయించాడు.

**1958:** అక్టోబరు 4, 1957న ప్రయోగించిన స్పుత్నిక్-1 రాకెట్ కక్ష్య నుంచి విడివడి భూమికి తిరిగి వచ్చింది.

**జనవరి 5**

**1957:** మనదేశంలో అమ్మకపు పన్ను చట్టం అమల్లోకి వచ్చింది.

**1971:** మొట్టమొదటి ఒకరోజు అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ ఆస్ట్రేలియా, ఇంగ్లండు దేశాల మధ్య జరిగింది.

**జనవరి 6**

**1847:** సుప్రసిద్ధ వాగ్గేయకారుడు త్యాగయ్య అస్తమయం.

**1929:** విశ్వమాత మదర్‌థెరీసా మొదటిసారి భారతదేశం(కోల్‌కత)లో అడుగుపెట్టారు.

**1947:** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ భారత విభజనను అంగీకరించింది. విభజనకు అనుకూలంగా 99, వ్యతిరేకంగా 52 ఓట్లు వచ్చాయి. ★

---

*(13వ పేజీ తరువాయి...)*

వయసులో ఏడుకొండలూ నడిచి ఎక్కి, గుడిచుట్టూ పొర్లు దండాలుపెట్టి వచ్చింది. అంత మమకారాన్ని నా మనసులోంచి ఎలా తుడిచెయ్యను? మనకోసమే రెక్కలుముక్కలు చేసుకుని బతికిన అమ్మని శక్తి ఉడిగాక పనికిరావు పొమ్మని బయటకు తోసెయ్యనా?" మౌళి కంఠం రుద్ధమైంది.

నా కళ్లూ చెమరించాయి.

"రీతూ. ఈ ఆపదనుంచి నువ్వే నన్ను గట్టెక్కించాలి. నీ స్నేహితురాలికి ఏం చెబుతావో ఎలా ఒప్పిస్తావో నీ ఇష్టం. ఆత్మీయత అవసరమైన ఈ వయసులో ఆప్తులకి దూరంగా తరిమేసి అమ్మని ఒంటరిదాన్ని చెయ్యొద్దను. మాతృద్రోహం చేయించి నన్ను క్షోభ పెట్టొద్దని చెప్పు. ప్లీజ్".

తుళ్ళిపడ్డాను. "నేనా?"

"అవును నువ్వే. నువ్వు చెబితే ఆలోచిస్తుంది. వింటుంది. నాకు తెలుసు. ప్లీజ్ రీతూ. వచ్చి చెప్పు".

కళవళపడ్డాను. ఓ క్షణం తర్వాత స్థిమితపడ్డాను.

"ఇప్పుడే వస్తాను మౌళీ" అని చెప్పి లోపలికి నడిచాను.

వంటింట్లో దేవుడి మందిరం ఎదురుగా రెండు నిమిషాలు కళ్ళుమూసుకుని నిలబడ్డాను. మందిరంలో ముక్కోటి దేవతల విగ్రహాలతోపాటు రామకృష్ణ పరమహంస ఫొటో కూడా ఉంది. మనసుకేదో సాంత్వన. సరైన నిర్ణయం తీసుకున్న అనుభూతి.

తిరిగి హాల్లోకొచ్చాను. "ఒక్క పదిరోజులాగు మౌళీ. వచ్చి సుజాతతో మాట్లాడతాను" అన్నాను.

"పది రోజులా... ఎందుకు?" అర్థం కానట్టుగా అడిగాడు మౌళి.

"ఆమెకు చెప్పగల అర్హత నేను సంపాయించుకోటానికి సమయం కావాలిగా" అన్నాను చిరునవ్వుతో.

అయోమయంగా చూశాడు మౌళి.

ఎదురుగా గోడమీది క్యాలెండరులోని వివేకానందుడు గంభీరాన్ని వదిలి, నాకర్థమయిందన్నట్టు మందహాసం చేశాడు. ★